స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న జలమండలి అధికారులు

జల సంరక్షణపై అవగాహన

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 28: ఇంకుడుగుంత ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని జలమండలి సహాయ సంచాలకుడు, భూగర్భ జలవిభాగం ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ అన్నారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని గాంధియన్ బీఈడీ కాలేజీలో ఆదివారం 18 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జల సంరక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బహుళ అంతస్తుల్లో నీటి వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కువగా నీటి ట్యాంకర్లను వినియోగిస్తున్న ఇండ్లకు వెళ్లి భూగర్భజలాల ప్రస్తుత పరిస్థితి, బోర్లలో నీటి నిల్వలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ కడియం రమేశ్, తిరుపతి, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్ సీఈవో టీ సురేందర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈవో చైతన్యరెడ్డి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో శివకుమార్‌రెడ్డి, సాయికుమార్, తేజ, హిందు స్థాన్, హర్దీప్‌రెడ్డి, రాకేశ్, విజయ్, నవీన్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెంటే చెత్త నిల్వలు.. దుర్వాసన భరించలేం..

చెత్త నిల్వల వద్ద గుంపులుగా వీధి కుక్కలు

మొయినాబాద్‌లో డంపింగ్ యార్డు నుంచి వెలుబడుతున్న పొగ

రోడ్డు మీద కమ్ముకుంటున్న దట్టమైన పొగ ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.. కాలనీవాసులు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి మొయినాబాద్‌కు డంపింగ్ యార్డు స్థలం కేటాయించాలని స్థానికుల వినతి

మొయినాబాద్, ఏప్రిల్ 28 : రోడ్డు పక్కనే డంపింగ్ యార్డు ఏర్పాటు.. స్థలం సరిపోక రోడ్డు మీదనే చెత్త నిల్వలు పెరిగిపోవడంతో చెత్తను తగులబెడుతున్నారు. దీంతో దట్టమైన పొగతో రోడ్డును కమ్మేయడంతో వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోటళ్ల నుంచి తీసుకొస్తున్న వ్యర్థ ఆహార పదార్థాలను డంపింగ్ యార్డులో నిలువ చేయడం వలన కుక్కల గుంపులు పెరిగిపోతున్నాయి. దీంతో స్థానికంగా నివసిస్తున్న వారిపై కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డు పక్కనే చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడంతో అనార్థాలు ఏర్పడుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనదారులు, కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డంపింగ్ యార్డుకు సరిపడా స్థలం లేకనే..

మొయినాబాద్ గ్రామ పంచాయతీకి సంబంధించిన డంపింగ్ యార్డు అనేక సమస్యలకు నెలవుగా మారింది. చెత్తను నిల్వచేసేందుకు స్థలం సరిపోక.. రోడ్డు పైకి రావడంమే కాక, దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ గ్రామ పంచాయతీకి కేటాయించిన సర్వే నంబర్ 117లో కొంత స్థలాన్ని చెత్త డంపింగ్ యార్డుకు కేటాయించారు. కానీ రోజు రోజుకూ పంచాయతీ విస్తరిస్తున్న నేపథ్యంలో టన్నుల కొద్దీ చెత్త ఉత్పత్తి అవుతుంది. ఆ చెత్తను నిలువ చేయడానికి స్థలం సరిపోకపోవడం వలన ముస్తాఫా హిల్స్ కాలనీలకు వెళ్లే రోడ్డు మీద గ్రామ పంచాయతీ సిబ్బంది పారబోసి వెళ్తున్నారు. గతంలో డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలని గ్రామ మాజీ సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్థలం కోసం పరిశీలిస్తాం..

డంపింగ్ యార్డు స్థలం సరిపోనులేదు. డంపింగ్ యార్డు సమస్య ఉందని నా దృష్టికి వచ్చింది. స్థలం కోసం పరిశీలిస్తాం. మొయినాబాద్‌లో ప్రభుత్వ స్థలం లేదు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తాం.

- గౌతంకుమార్, తహసీల్దార్, మొయినాబాద్

చెత్త తగులబెడుతున్నారు..

చెత్తను రోడ్డు పక్కనే వేస్తుండ్రు. ప్రతిరోజూ ట్రాక్టర్ల కొద్దీ చెత్తను తీసుకొచ్చి పోస్తున్నారు. చెత్త ఎక్కువ కాగానే తగులబెడుతున్నారు. దీంతో పొగ రోడ్డు మీద కమ్ముకుంటున్నది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని డంపింగ్‌యార్డును వేరే చోటకు తరలిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది.

- ఏర్పుల మహిపాల్, శ్రీరాంనగర్, మొయినాబాద్

దుర్వాసన వెదజల్లుతున్నది..

మొయినాబాద్ గ్రామ పంచాయతీ జనాభా పెరిగిపోయింది. కొత్తగా కాలనీలు వెలిశాయి. మొయినాబాద్‌లో ఉండే హోటళ్లు, ఇతర దుకాణాల వ్యర్థాలు తీసుకొచ్చి డంపింగ్ యార్డులో పారబోస్తుండడంతో వ్యర్థాలు కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. అధికారులు డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి తరలిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది.

- నిర్డుల ఇంద్రారెడ్డి, సురంగల్, మొయినాబాద్

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

దండుమైలారం శివాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 28 : కాంగ్రెస్‌పార్టీ మోసపూరిత హామీలకు కాలం చెల్లిపోయిందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు సత్తువెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములుతో కలిసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం, తులేకలాన్ గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ ప్రచారాన్ని ఆలయంలో పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ రైతులకు రూ.15వేల రైతు బంధు, రెండులక్షల రుణమాఫీ, రూ.500 క్వింటాలుకు బోనస్, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు, ఉచిత కరెంటు హామీలిచ్చి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే మోసం చేసిందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2500, ఉచిత గృహవిద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్ హామీలను అటకెక్కించిందని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దండుమైలారం గ్రామశాఖ అధ్యక్షుడు ఐలేశ్, తులేకలాన్ అధ్యక్షుడు యాదగిరి, మాజీ సర్పంచ్ రవణమోని మల్లీశ్వరి, యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవణమోని జంగయ్య ముదిరాజ్, నాయకులు రవిందర్‌రెడ్డి, బీరప్ప, రాజిరెడ్డి, జగదీశ్, కృష్ణారెడ్డి, పరకాశ్, భాష, రమేష్, అంజిబాబు, శ్రీశైలం, రవీందర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మండల కేంద్రంలో పోలీసుల కవాతు

కడ్తాల్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ శివప్రసాద్ అన్నారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం సీఐ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని ప్రధాన వీధులగుండా పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులు, ప్రలోభాలకు లోనవకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. ఎన్నికల వేళ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ ఐలు వరప్రసాద్, బలరాంనాయక్, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

సీపీఎం అభ్యర్థి జహంగీర్‌కు సీఐటీయూ పూర్తి మద్దతు

సీపీఎం భువనగిరి అభ్యర్థి జహంగీర్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కరపత్రం విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 : దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాదాన్ని అరికట్టడం కోసం కేంద్రంలోని బీజేపీని ఓడించి బుద్ధిచెప్పాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సీఐటీయూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ పరిధిలోకి వస్తుంన్నందున, సీపీఎం బలపర్చిన ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించటం కోసం సీఐటీయూ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి కార్మిక చట్టాలను మార్చి 8గంటల పని దినాన్ని 12గంటల పని దినాలను తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. లేబర్‌కోడ్‌ల వల్ల కనీస వేతనం అమలయ్యే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆశ, అంగన్‌వాడీ, ఐకేపీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన కార్మికులు పథకాలన్నీ స్కీంలో బడ్జెట్‌లను కుదించారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కార్మికులందరూ కార్మికుల కోసం పోరాడే సీపీఎం పార్టీ అభ్యర్థి జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు జగదీశ్, స్వప్న, రుద్రకుమార్, కిషన్, నాయకులు బుగ్గరాములు, ఎల్లేశ్, తులసిగారి నర్సింహ, పోచమోని కృష్ణ, నర్సింహ, చందునాయక్, సత్యనారాయణ తదితరులున్నారు.

ప్రమాదాల నివారణకు

చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్

తుర్కయాంజాల్, ఏప్రిల్ 28 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడ నుంచి సంఘీ, ఉమర్‌ఖాన్‌గూడ వెళ్లే రోడ్డులో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకొని ప్రజలు మృతి చెందుతున్నారని సంబంధిత శాఖ అధికారులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీలత అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమర్‌ఖాన్‌గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొహెడ నుంచి ఉమర్‌ఖాన్‌గూడ, సంఘీనగర్ రోడ్డులో హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇటీవల ఇద్దరు యువకులు డివైడర్‌ను ఢీకొని ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. ఆర్‌అండ్‌బీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు అనిల్‌కుమార్‌బండారు వెంకటేశ్, మల్లారెడ్డి, సుధాకర్‌గౌడ్, దానయ్య పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో భద్రత

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్(సీఏపీఎఫ్) ను నియమించి, పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, వివిధ స్థాయిల్లోని ఎన్నికల అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లు, సంబంధిత అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మోడల్ కోడ్ అఫ్ కండెక్ట్‌ను పక్కాగా అమలు చేయాలని, ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తనిఖీలు చేయాలన్నారు. దీంతో పాటు పోలింగ్‌కు ముందు సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, తదితర అంశాలపై అధికారులు, సిబ్బందికి వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లతో పాటు డీఆర్‌సీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎన్నికల పరిశీలకులు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు డాక్టర్ సరోజ్‌కుమార్, శ్రీవిద్య, అనుదీప్ దురిశెట్టి, హేమంత్ కేశవ్, శశాంక్ ఆనంద్, అమిత్ శుక్ల, సెంథిల్ కుమారన్, నగర అదనపు సీపీ విక్రమ్ సింగ్ మాన్ పాల్గొన్నారు.

పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు..

రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తలు

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 28 : పంట వ్యర్థాలను వ్యవసాయ అవసరాలతోపాటు, గృహ పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించాలి తప్పా తగుల బెట్టవద్దని రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ప్రధానంగా ఆహార పంటలైన గోధుమ, వరి, వ్యర్థాలను అధిక మొత్తంలో తగుల బెట్టడం వల్ల ఒక టన్నుకు దాదాపు 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25.0 కిలోల పొటాషియం , 1.2 కిలోల గంధకం , 400 కిలోల సేంద్రియ కర్బనం కోల్పోతున్నామన్నారు. నేలలో ఉష్ణోగ్రతలు పెరిగి మేలు చేసే క్రీములు చనిపోవడం వల్ల సేంద్రియ కర్బనం అందుబాటులో లేక వేర్లు తగినంతగా వృద్ధి చెందవని, కార్బన్‌డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్‌డై ఆక్సైడ్ , ఎరోసైన్ రేడియో థార్మిక పదార్థాలు ఎక్కువై వాయి కాలుష్యానికి దారి తీస్తోందని అన్నారు. రైతాంగం సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టి పంట అవశేషాలను కాల్చుకుంటూ ఆధునిక పద్ధతుల్లో విలువలు జోడించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట వ్యర్థాలను పశువులకు మేతగా , బెడ్డింగ్‌గా, మల్చింగ్‌గా , వంటచెరుకుగా, బయోగ్యాస్‌గా, జీవ న ఎరువులుగా ,కంపోస్టు తయారీకి, పుట్టగొడుగుల పెంపకంకు ఉపయో గించవచ్చునన్నారు. పంట వ్యర్థాల సమర్థ వినియోగానికి హైడ్రాలిక్, రివర్సబుల్ మౌల్డ్, నాగలి మల్టీ క్లాఫ్ హైడర్ రోటరీ మల్చర్ ,ఫ్రబ్ మాస్టర్, వరిగడ్డి చాపర్, రూట్‌వే టర్, పత్తి, మొక్కజొన్న, భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారం పెరుగుతుందన్నారు. జాతీయ సేంద్రి య వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్తలు పంట అవశేషాలు కల్పడానికి ప్రత్యామ్నాయంగా వేస్ట్ డీకంపోజర్‌ను అందు బాటులోకి తెచ్చారని అన్నారు. అతితక్కువ ఖర్చుతో పొలంలోని పంట అవశేషాలను నెల రోజుల్లో కుళ్లి పోయే లా చేయాలని, పంట అవశేషాలను తగుల బెట్టడం ద్వా రా ఏర్పడే వాయి కాలు ష్యాన్ని తగ్గించడం, నేల ఆరోగ్యా న్ని కాపాడడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నా రు. నిర్వహణ వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చే యడానికి రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. వ్యవసాయ విశ్ వవిద్యాలయం విస్తరణలో భాగంగా కృషివిజ్ఞాన కేంద్రాలు ,ఏరువాక కేంద్రాలు, పంట వ్యర్థా ల యాజమాన్యం అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు.

శివాంజనేయస్వామి ఆలయ కార్యవర్గం ఎన్నిక

కడ్తాల్, ఏప్రిల్ 28: మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలోని శివాంజనేయస్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం ఉదయం ఆలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా బొజ్జ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అంజయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్‌యాదవ్, కార్యదర్శులుగా మంతపురం చంద్రశేఖర్, చల్లా పవన్‌కుమార్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా అశోక్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీశైలం, రాంరెడ్డి, శ్రీశైలం, ప్రచార కార్యదర్శులుగా నాయిని శ్రీరామ్, ప్రేమ్‌రాజ్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియమాక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అంకిత్‌శర్మ, విద్యాసాగర్, మాధవరెడ్డి, దామోదర్‌రెడ్డి, నారాయణగౌడ్, పర్వతాలు యాదవ్, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీశైలంగౌడ్, కృష్ణయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా జంగయ్య

యాచారం, ఏప్రిల్ 28 : దివ్యాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కాళ్ల జంగయ్యను నియమిస్తూ మంద కృష్ణ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాళ్ల జంగయ్య మాట్లాడుతూ..వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి నెల ఒకటో తారీఖు పింఛన్లు అందజేయాలన్నారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు.

ఎయిర్‌పోర్టులోకి చిరుత

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 28: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో చిరుత కలకలం రేగింది. విమానాశ్రయం ప్రహరీ లోపలి భాగంలో ఆదివారం తెల్లవారుజామున చిరుత కదలికలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు, అటవీ శాఖ అధికారులు చిరుత కోసం గాలింపు చేపట్టారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు ఎయిర్‌పోర్టు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆర్‌జీఐఏ పోలీసులు కోరారు. చిరుతను పట్టుకునేందుకు రెండు బోన్లను ఏర్పాటు చేశారు. ఎయిర్‌పోర్టు సమీపంలోని గొల్లపల్లి, బహదూర్‌గూడ, మామిడిపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి.. చిరుత కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సీఐ బాలరాజు సూచించారు.

తుప్పుపడుతున్న తుక్కు బస్సులు

బస్‌భవన్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఉంచిన తుక్కు బస్సులు ఇలా తుప్పుపట్టిపోతున్నాయి.

కొనసాగుతున్న ఆర్ఎస్ఎస్ శిక్షణా వర్గ

కులకచర్ల, ఏప్రిల్ 28 : కులకచర్లలో ఆర్ఎస్ఎస్ శిక్షణావర్గ రెండు రోజులుగా కొనసాగుతున్నది. దీనికి వివిధ గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హాజరై పలు అంశాలను నేర్చుకుంటున్నారు. జాతీయ భావాలు–హైందవ సంస్కృతి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ కార్యవాహక్ సత్యనారాయణమూర్తి, వర్గ పాలక్ చంద్రమౌళి, వర్గాధికారి బుచ్చిలింగం, వర్గ కార్యవాహక్‌లు ఆంజనేయులు, ప్రకాశ్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురేస్తాం



మాదాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు, ఏప్రిల్ 28 : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల గడ్డపై విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం మాదాపూరు, కొలను గూడ, గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైర్మన్ దేవెరశెట్టి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, తాళ్ల కార్తీక్, బర్కం వెంకటేశ్, గుయ్యని సామయ్య, మాజీ సర్పంచ్ జంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్టీ డబ్బుల విషయంలో గొడవ

బంజారాహిల్స్, ఏప్రిల్ 28: చిట్టీ డబ్బులు ఇవ్వడం లేదన్న కోపం తో ఆటో డ్రైవర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... వినోభానగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ కె.కిషన్ అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న వెంకటేశ్వర్‌రాజ్ వద్ద రెండు లక్షల చిట్టీ వేసి.. పాడాడు. 15నెలల పాటు చిట్టీ డబ్బులు చెల్లించి.. అనంతరం చెల్లించలేదు. ఈ విషయంపై వారిమధ్య వివాదం నడుస్తోంది. కాగా శనివారం సాయంత్రం స్పైసీ ఫుడ్ సెంటర్‌వద్ద కిషన్ కనిపించగా వెంకటేశ్వర్‌రావు, అతడి కొడుకులు చిట్టీ డబ్బులు ఇవ్వా లంటూ అడిగి దాడి చేశారు. దీంతో బాధితుడు కిషన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.